ప్రజల మాట ప్రగతి బాట

జుక్కల్ నియోజకవర్గం

# ఆశీర్వదించండి.. సేవకుడిగా పనిచేస్తా..

- తండాలను పంచాయతీలుగా మార్చింది సీఎం కేసీఆరే..
- బీజేపీ, కాంగ్రెస్ నాయకుల మాయమాటలు నమ్మొద్దు
- బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టో అద్భుతం
- జుక్కల్ అభ్యర్థి హన్మంత్ షిండే
- పెద్దకొడప్‌గల్ మండలంలో ఎన్నికల ప్రచారం



మహిళల మంగళ హారతుల మధ్య ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే హన్మంత్‌షిండే



సముందర్‌తండాలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే షిండే

పెద్ద కొడప్‌గల్, నవంబర్ 4: 'ఆశీర్వదించండి.. స్థానికంగా ఉంటూ ప్రజా సేవకుడిగా పనిచేస్తా..' అని బీఆర్ఎస్ జుక్కల్ నియోజకవర్గ అభ్యర్థి హన్మంత్ షిండే అన్నారు. మండలంలోని చిన్న దేవీసింగ్ తండా, టీకారం తండా, బూర్గుపల్లి, సముందర్ తండా, చావుని తండా, తలాబ్ తండా, శివ్వాపూర్, అంజని, పెద్ద కొడప్‌గల్ గ్రామాల్లో ఆయన శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా తండాలు, గ్రామల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి సత్కరించారు. మహిళలు తిలకం దిద్ది, మంగళహారతులతో స్వాగతం పలికారు. తెలంగాణ ఏర్పడ్డాక తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. అన్ని గ్రామాల్లో పంచాయతీ భవనాలను నిర్మించుకున్నామని తెలిపారు. గ్రామాల్లో మహిళా సంఘాలకు భవనాలను నిర్మిస్తామన్నారు. నాగమడుగు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా వడ్లం, బూర్గుపల్లి, చావుని తండా, తలాబ్ తండా, శివ్వాపూర్ తదితర గ్రామాలకు సాగు నీరు అందిస్తామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి, పేదల కష్టాలు తీర్చిన మహనీయుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు. నాలుగు సార్లు ఎమ్మెల్యేలుగా గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థులు ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే పెద్దకొడప్‌గల్ మండలంగా ఏర్పడిందని గుర్తుచేశారు. ఇప్పటికే ఎంతో అభివృద్ధి చేశామని, మరోసారి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని భరోసా ఇచ్చారు. సీఎం కేసీఆర్ రూపొందించిన ఎన్నికల మ్యానిఫెస్టో అద్భుతంగా ఉందన్నారు. అధికారంలోకి రాగానే మహిళలకు సౌభాగ్యలక్ష్మి అందిస్తామని, రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం సరఫరా చేస్తామని చెప్పారు. ప్రతిపక్ష నాయకుల మాటలు నమ్మి మోసపోవొద్దని సూచించారు. కారు గుర్తుకు ఓటేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించి, కేసీఆర్‌ను ముఖ్యమంత్రి చేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు విజయ్ దేశాయ్, ఎంపీటీసీ జానాబాయి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు తిర్మల్ రెడ్డి, సొసైటీ చైర్మన్ హన్మంత్ రెడ్డి, బిచ్కుంద మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఖండే రావు, సీనియర్ నాయకుడు సతీశ్ యాదవ్, మండల కో–ఆప్షన్ సభ్యులు జషార్ షా తదితరులు పాల్గొన్నారు.



టీకారం తండాలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే

## సంక్షేమ పథకాలను వివరిస్తూ.. విస్తృతంగా ప్రచారం



అచ్చంపేటలో ఎల్ ఈడీ స్క్రీన్ ద్వారా ప్రచారం



బ్రాహ్మణపల్లిలో..

నిజాంసాగర్, నవంబర్ 4: జుక్కల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి హన్మంత్‌షిండే ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. సీఎం కేసీఆర్, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను కండ్లకు కట్టేలా ఎల్‌ఈడీ స్క్రీన్ ద్వారా ప్రచారం చేస్తున్నారు. నిజాంసాగర్ మార్కెట్‌తోపాటు మండలంలోని అచ్చంపేట, బ్రాహ్మణపల్లి గ్రామాల్లో శనివారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు ఎన్ఎం బాల్‌రాజ్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు అనుసూయ, సుజాత, సత్యనారాయణ, రమేశ్, బాలయ్య, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరిక

నిజాంసాగర్, నవంబర్ 4: మండలంలోని మల్లూర్ తండా పంచాయతీకి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు శనివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పట్లోళ్ల దుర్గారెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తండాకు చెందిన కేశ్యానాయక్‌తోపాటు పలువురు సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే హన్మంత్‌షిండే చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మనోహర్, నాయకులు బాబర్, సంతోష్ తదితరులు ఉన్నారు.



బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దుర్గారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న మల్లూర్ తండా వాసులు

## రెండో రోజు ఒక నామినేషన్

మద్నూర్, నవంబర్ 4: జుక్కల్ అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి ఎన్నికకు రెండో రోజు శనివారం ఒక నామినేషన్ దాఖలైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి మనుచౌదరి తెలిపారు. బీఎస్పీ తరఫున ప్రజ్ఞకుమార్ నామినేషన్ దాఖలు చేశారని ఆయన వెల్లడించారు. ఈనెల 10వ తేదీ వరకు ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని తెలిపారు. నామినేషన్ కేంద్రం వద్ద పోలీసులు భారీ బందోబస్తు నిర్వహిస్తున్నారు.

## ఓటు హక్కు వినియోగంపై పోస్టర్ల ఆవిష్కరణ



పిట్లంలో పోస్టర్‌ను ఏర్పాటు చేయిస్తున్న ఎంపీడీవో

నిజాంసాగర్/పిట్లం, నవంబర్ 4: ఓటు హక్కు వినియోగం, ఎన్నికల నిబంధనల పోస్టర్లను శనివారం అధికారులు, నాయకులు గ్రామాల్లో ఏర్పాటు చేశారు. నిజాంసాగర్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నాయకులు సందీప్‌కుమార్, లింగాగౌడ్, స్వయం సహాయక సంఘం సీసీ రాధ, సీఏ లక్ష్మి, కారోబార్ సాయిలు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. పిట్లం మండలంలో ఎంపీడీవో వెంకటేశ్వర్, ఏపీవో శివకుమార్ ఆధ్వర్యంలో పోస్టర్లను ఏర్పాటు చేశారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల తనిఖీ

డోంగ్లీ, నవంబర్ 4: డోంగ్లీ ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో మాధన్ హిప్పర్గ, కుర్లా గ్రామాల్లో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను అధికారులు శనివారం తనిఖీ చేశారు. సీనియర్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణ, మానిటరింగ్ అధికారి అబ్దుల్ అలీం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని సూచించారు. వారితోపాటు విండో కార్యదర్శి గంగాధర్, సిబ్బంది వీరేశ్, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.



కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు

## స్పీకర్‌ను కలిసిన జడ్పీ చైర్‌పర్సన్ దంపతులు



స్పీకర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ శోభ దంపతులు

నిజాంసాగర్, నవంబర్ 4: బాన్సువాడ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి శనివారం బాన్సువాడలో నామినేషన్ దాఖలు చేశారు. ఆయన నామినేషన్ దాఖలు చేసే ముందు కామారెడ్డి జడ్పీ చైర్‌పర్సన్ దఫేదార్ శోభ, జడ్పీ మాజీ చైర్మన్ దఫేదార్ రాజు దంపతులు కలిశారు. స్పీకర్‌కు పుష్పగుచ్ఛం అందజేశారు. ఎన్నికల్లో భారీ మెజార్టీ సాధిస్తారని ధీమా వ్యక్తంచేశారు.

## నేడు పిట్లం మండలంలో ఎమ్మెల్యే ప్రచారం

పిట్లం, నవంబర్ 4: జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే పిట్లం మండలంలో ఆదివారం నుంచి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వాసరి రమేశ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని తిమ్మానగర్, మార్దండ, కంభాపూర్, గోద్మేగాం, కారేగాం, ధర్మారం, చిన్నకొడప్‌గల్, బుర్నాపూర్, పారడ్‌పల్లి, అల్లాపూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం ఉంటుందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మృతి



రాంకిష్టయ్య(ఫైల్)

నిజాంసాగర్, నవంబర్ 4: మండలంలోని మాగి గ్రామ మాజీ సర్పంచ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చికోటి రాంకిష్టయ్య అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మృతిచెందారు. ఆయన మృతదేహానికి జడ్పీ మాజీ చైర్మన్ దఫేదార్ రాజు శనివారం నివాళులర్పించారు. అంత్యక్రియల్లో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దుర్గారెడ్డి, సొసైటీ చైర్మన్ వాజిద్ అలీ, మాగి సర్పంచ్ అంజయ్య, సంగమేశ్వర్‌గౌడ్, రాజం సాయిలు, గంగారాం తదితరులు పాల్గొన్నారు.